# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవొద్దు
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- వలిగొండలో ఇంటింటి ప్రచారం



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న జంగాలకాలనీ యువకులు

వలిగొండ, అక్టోబర్ 29 : భువనగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవొద్దని సూచించారు. తనను మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం జంగాలకాలనీకి చెందిన 30 మంది యువకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అంతకు ముందు మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతానరేందర్‌రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, గుర్రం లక్ష్మారెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, కేశిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, గూడూరు శివశాంత్‌రెడ్డి, గూడూరు శ్రీధర్‌రెడ్డి, పల్సం రమేశ్, ఎమ్మె లింగస్వామి, అయిటిపాముల సత్యనారాయణ, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## రాయగిరి అభివృద్ధికి ఎమ్మెల్యే పైళ్ల కృషి

- ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని మున్సిపల్‌లో తీర్మానం చేయించిన ఎమ్మెల్యే
- ప్రతిపక్ష నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 29 : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి అభివృద్ధికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు విమర్శించడం సరికాదని రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని రాయగిరిలో ప్రచారానికి వచ్చిన బీఆర్‌ఎస్ నాయకులను ఇతర పార్టీల నాయకుల మాయ మాటలు నమ్మి ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు అడ్డుకోవాలని చూడడం తగదన్నారు. బీఆర్‌ఎస్ రైతుల పక్షాన ఉంటుందని నిరూపించేందుకు గతంలోనే ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని మున్సిపల్ తీర్మాణం చైతం చేసిందిని, అట్టి విషయాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతికుమారికి సైతం అందజేయడం జరిగిందన్నారు. రాయగిరి అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకుసాగుతూ గ్రామ సమీపంలో సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనాన్ని ఏర్పాటు చేశారని, సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు, డంపింగ్‌యార్డులు, శ్మశాన వాటిక రూపకల్పన చేపట్టినట్లు తెలిపారు. భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను రాయగిరికి చెందిన వారికి కట్టబెట్టి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిన గొప్ప నాయకుడు పైళ్ల శేఖర్‌రెడ్డి అని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను పక్కదోవ పట్టిస్తున్న దగాకోరు నాయకులకు ప్రజలు సరైన రీతిలో సమాధానం చెప్పాలరి కోరారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



నందనంలో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

## రైతులు దళారులను ఆశ్రయించొద్దు

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 29 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు సూచించారు. ఆదివారం మండలంలోని నందనం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సమగ్ర చర్యలు చేపట్టామన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఆయన వెంట అడిషనల్ డీఆర్డీఓ జోజప్ప పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి

- ఎమ్మెల్యే పైళ్ల సతీమణి వనిత



బీబీనగర్ ఇందిరమ్మ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనిత

బీబీనగర్, అక్టోబర్ 29 : సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయని, మళ్లీ రాష్ట్రంలో ఏర్పడబోయేది తెలంగాణ ప్రభుత్వమేనని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనిత అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీతో పాటు, రంగాపురంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి, జడ్పీటీసీ గోలి ప్రణిత, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కాసుల సత్యనారాయణగౌడ్, పట్టణాధ్యక్షుడు నారగోని మహేశ్, నాయకులు మంగ అశోక్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, రొడ్డ శ్రీనివాస్, రవి, మహిళా నాయకులు గాదె కవిత, పిట్టల శ్యామల, బాలమణి పాల్గొన్నారు. రాఘవాపురం బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుయ్యు కిశోర్‌గౌడ్, బీఆర్‌ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్, ఎలుగల నరేందర్, తలబోయిన నిఖిల్‌యాదవ్, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొర్ర వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



రాఘవాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీఆర్‌ఎస్‌వీ నాయకులు



వివిధ పార్టీలకు చెందిన యువకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జైపాల్‌రెడ్డి, శ్రీనివాసులు

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

బీబీనగర్ అక్టోబర్ 29 : మండలంలోని బోడ్కతండాకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 20 మంది యువకులు ఆదివారం రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భానోతు దస్రు నాయక్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



గోపరాజుపల్లిలో సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ వివరించాలి

- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

వలిగొండ, అక్టోబర్ 29 : సీఎం కేసీఆర్ రూపొందించిన బీఆర్‌ఎస్ నూతన మ్యానిఫెస్టోను గడపగడపకూ వివరించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఆదివారం మండలంలోని గోపరాజుపల్లిలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కీసర్ల ఉపేంద్రాసత్తిరెడ్డి, నల్లబోలు నర్సింహ, పోలేపల్లి రమేశ్, కీసర్ల మహేందర్‌రెడ్డి, చిల్లర స్వామి, పాలకూర్ల యాదయ్య, గాజుల అంజయ్య, సంగిశెట్టి చంద్రయ్య, బండారు రాంరెడ్డి, సంగపాక భిక్షపతి పాల్గొన్నారు.

## క్రీడా పోటీలకు విద్యార్థులు సకాలంలో హాజరుకావాలి

రామగిరి, అక్టోబర్ 29: ఎంజీయూ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్(ఐసీటీ) క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో ఉదయం 9 గంటల లోపు ఎంజీయూలో రిపోర్టు చేయాలని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1, 2న బాస్కెట్‌బాల్, 3, 4 తేదీలో కబడ్డీ స్త్రీ, పురుషులకు వేర్వేరుగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు బోనోఫైడ్ సరిఫికెట్, కళాశాల ఐడీ కార్డుతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు ఎంజీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.మురళి99128 58536, డాక్టర్ వై.శ్రీనివాస్‌రెడ్డి 99510 57163 లను సంప్రదించాలని కోరారు.

## గ్రామాల్లో బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 29 : ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పల్లెలు సమగ్రాభివృద్ధి చెందాయని, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని చందుపట్ల, కూనూరు, తాజ్‌పూర్, నాగిరెడ్డిపల్లి, కేసారం, పట్టణంలోని 3, 4వార్డుల్లో ప్రచారాలు చేపట్టారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, పైళ్ల మన్వితారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బీఆర్‌ఎస్ పట్టణ, మండలాధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నీల ఓంప్రకాశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, కేశవపట్నం రమేశ్, జక్క రాఘవేందర్‌రెడ్డి, అబ్బగాని వెంకట్‌గౌడ్, ర్యాకల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, జమ్ముల రమేశ్, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



చందుపట్లలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే పైళ్ల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

భువనగిరి అర్బన్, అక్టోబర్ 29 : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 14వ వార్డు కౌన్సిలర్ గుండెగళ్ల అంజమ్మాఎల్లయ్య అన్నారు. ఆదివారం 14వ వార్డు హుస్నేనాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



హుస్నేనాబాద్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ అంజమ్మ